ఎమ్మెల్యే మల్లారెడ్డికి చైర్‌పర్సన్ శుభాకాంక్షలు

ఘట్‌కేసర్: ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిని ఆయన నివాసంలో ఘట్‌కేసర్ చైర్‌పర్సన్ ముల్లి పావనీ జంగయ్య యాదవ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు.అనంతరం మల్లారెడ్డికి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.మున్సిపాలిటీ అభివృద్ధికి పూర్తి స్థాయిలో సహకారం అందించాలని ఎమ్మెల్యేను చైర్‌పర్సన్ కోరారు.

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిని కలిసిన మేయర్

పీర్జాదిగూడ: మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ వెంకట్‌రెడ్డి, కార్పొరేటర్ అనంతరెడ్డి, నాయకులు రవీందర్ తదితరులు.

ఘనంగా సీతారామచంద్రస్వామి కల్యాణం

కల్యాణోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ రజితారెడ్డి

ఉప్పల్, మార్చి 20: ఉప్పల్‌లోని సీతారామచంద్రస్వామి కల్యాణ మహోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మహాసామ్రాజ్య పట్టాభిషేకం అత్యంత వైభవం చేపట్టారు. పలువురు మహిళలు హాజరై కల్యాణమహోత్సవం తిలకించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాలనీవాసులు, మహిళలు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలు అరికట్టాలని ఏసీపీకి వినతి

ఏసీపీకి వినతి పత్రం ఇస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి.

రామంతాపూర్,మార్చి 20:రామంతాపూర్ భగాయత్ డీమార్టు, చిన్న చెరువు ప్రాంతాల్లో అసాంఘీక కార్యకలాపాలను అరికట్టాటని కోరుతూ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్‌రావు ఆధ్వర్యంలో బుధవారం మల్కాజిగిరి ఏసీపీ చక్రపాణికి వినతి పత్రం అందజేశారు. అక్కడ జరుగుతున్న ఆ కార్యకలాపాల వల్ల స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని అట్లాంటి వారిపై చర్యలు తీసుకోవాలని ఏసీపీని కోరారు. స్పందించిన ఏసీపీ వెంటనే పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో బాలచందర్,కుమారస్వామి,నరేందర్,సంగిస్వామియాదవ్,దయానంద్‌రెడ్డి,కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాన్ని వెలికితీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం

వైజ్ఞానిక ప్రదర్శనను తిలకిస్తున్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి

మల్లాపూర్, మార్చి 20: విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడుతాయనికార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మల్లాపూర్ అన్నపూర్ణకాలనీలోని శ్రీ నికేతన్ హైస్కూల్లో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనను ఆయన సందర్శించి విద్యార్థులు తయారు చేసిన నమూనాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,కరస్పాండెంట్ సీహెచ్. నర్సింహ, ఇన్‌చార్జి మంజుల లావణ్య వర్మ, ఉపాధ్యాయులు రమ్య, సుధాకర్‌రెడ్డి, ప్రసూన, అన్నపూర్ణ, విజయ, రజిత, అంజలి, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద మహిళలకు కుట్టుమిషన్లు అందజేత



మహిళలకు కుట్టు మిషన్లు ఇస్తున్న ప్రేరణ, సహృదయ ఫౌండేషన్ సభ్యులు

రామంతాపూర్, మార్చి 20: ప్రేరణ, సహృదయ ఫౌండేషన్‌లు సంయుక్తంగా నిరుపేద మహిళలకు కుట్టుమిషన్లు రామంతాపూర్‌లో బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతి నిధులు శరత్ సుదర్శి మాట్లాడుతూ అంబర్‌పేటలోని పావని అనే మహిళా ఆర్థిక ఇబ్బందులు పడుతూ పిల్లలతో జీవనం సాగిస్తుందన్నారు. ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు తాము ముందుకు వచ్చి చిన్న సహాయం చేశామన్నారు. ఈ సందర్భంగా పావని వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోయుఎన్ఏ ఫౌండర్ బిందు తాడివాక ,ప్రేరణ సభ్యులు వై వెంకటేశ్వర్లు,యుఏ నారాయణ పాల్గొన్నారు.

ఉప్పలోజు బ్రహ్మచారికి 'డాక్టర్ ఆఫ్ లిటరసీ అవార్డు'

పీర్జాదిగూడ,మార్చి20: ఆలూరి కల్చరల్ అండ్ సోషల్ ఆర్గనైజేషన్, ఫ్రెండ్ షిప్ మినిస్ట్రీస్ అండ్ తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం రవీంద్రభారతిలో కవిసమ్మేళనం, సినీగాన లహరి అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో భాగంగా జనగామ జిల్లా బచ్చన్నపేటకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు(డ్రాయింగ్)ఉప్పలోజు బ్రహ్మచారి 'డాక్టర్ ఆఫ్ లిటరసీ అవార్డు' గౌరవ డాక్టరేట్‌ను అందుకున్నారు. ఆర్గనైజేషన్ నిర్వాహకులు మిల్సన్, కల్యాణ్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టాను అంద జేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బ్రహ్మచారిని శాలువ, మెమోంటోతో సత్కరించారు.



డాక్టరేట్ పట్టాను అందుకుంటున్న ఉప్పలోజు బ్రహ్మచారి

విదేశాల్లో ఉన్నత స్థానాల్లో తెలుగు విద్యార్థులు

గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి

గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి తదిరులు

మేడ్చల్, మార్చి 20: అమెరికాలాంటి అభివృద్ధి చెందిన దేశాల్లో తెలుగు విద్యార్థులు ఉన్నత స్థానాల్లో స్థిర పడుతున్నారని ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని మల్లారెడ్డి యూనివర్సిటీలో గ్లోబల్ ట్రీ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఎడ్యూకేషన్ సెంటర్‌తో పాటు అలాగే రెండు రోజుల గ్లోబల్ ఎడ్యూకేషన్ ఫెయిర్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లారెడ్డితో పాటు హైదరాబాద్‌లోని యూఎస్ కాన్సులేట్ జనరల్ కార్యాలయం ప్రజా వ్యవహారాల అధికారి అలెగ్జాండర్ మెకాలారెన్, గ్లోబల్ ట్రీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీకర్ అలపాటి, దక్షిణ ఆసియా ఆస్ట్రేలియా ట్రేడ్ కమిషన్ హెడ్ అనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ తెలుగు విద్యార్థుల్లో ఆంగ్ల భాషపై పట్టు, సాంకేతిక నైపుణ్యాలను కల్గి ఉండటంతో అమెరికాలో రాణిస్తున్నారని అన్నారు. డాక్టర్లుగా, ఇంజినీర్లుగా, శాస్త్రవేత్తలుగా, వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో సిర్థపడుతున్నారన్నారు. విదేశాల్లో ఉన్నత విద్యాభ్యాసానికి వెళ్లే వారికి పూర్తి సహాయ సహకారాలను మల్లారెడ్డి యూనివర్సిటీ అందిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. యూఎస్ కాన్సులేట్ అధికారి అలెగ్జాండర్ మెక్‌లారెన్ మాట్లాడుతూ ఆమెరికాలో చదువుతున్న తెలుగు విద్యార్థుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతుందన్నారు. విదేశాలకు వెళ్లి చదువుకునే విద్యార్థులకు సరియైన మార్గదర్శకత్వం అవసరమన్నారు. గ్లోబల్ ట్రీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీకర్ అలపాటి మాట్లాడుతూ గ్లోబల్ ఎడ్యూకేషన్‌కు సంబంధించిన అన్ని సేవలను మల్లారెడ్డి యూనివర్సిటీ కేంద్రంగా అందించనున్నట్టు తెలిపారు. విద్యార్థులు ప్రొఫెల్‌ను బట్టి రూ.60 లక్షల వరకు అందజేస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు.

'రాగిడి' గెలుపునకు అందరూ కృషి చేయాలి

బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ మహిళా నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, మార్చి 20: బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిని ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపునకు అందరూ కృషి చేయాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సూచించారు. బుధవారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ఎంపీ ఎన్నికల ప్రచార నిర్వహణపై ఎమ్మెల్యే మహిళా నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలు అసంతృప్తితో ఉన్నారని అన్నారు. తప్పుడు వాగ్దానాలు చేసి గద్దెనెక్కిందని, ఎంపీ ఎన్నికలో పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించడానికి అందరం కలసి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముమ్మటి అరుంధతి, వైశాలి, ఎంవీ.అప్పరావు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న 'జానెడు పొట్ట కోసం నాటిక ప్రదర్శన

మల్లాపూర్, మార్చి 20 : రాష్ట్ర చలన చిత్ర టీవీ నాటక రంగ అభివృద్ధి సంస్థ సౌజన్యంతో తెలుగు వెలుగు సాహిత్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో మల్లాపూర్ డివిజన్ నెహ్రూనగర్‌లోని ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో బుధవారం జానెడు పొట్ట కోసం సందేశాత్మక నాటిక ప్రదర్శనను నిర్వహించారు. రక్త కన్నీరు నాగభూషణం, బళ్లారి రాఘవ అవార్డు గ్రహీత మాడుగుల వెంకట కృష్ణమోహన్ రచన, నటన, దర్శకత్వం వహించిన ఈ నాటక ప్రదర్శనలో నటీ నటులు ఎంతో చక్కగా తమ నటనను నిరూపించుకొని చూపరులను ఆకట్టుకున్నారు. అనంతరం ప్రముఖ రంగస్థల నటీమణి జి. మనుప్రియకు కళాపోషకులు ఎం.వి.కె మూర్తి రూ. 7,116 చేయూతగా అందజేశారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా యువ కళావాహిణి అధ్యక్షుడు లంక లక్ష్మీనారాయణ, రచయిత నటుడు డాక్టర్ ఓలేటి శ్రీనివాసాచార్యులు నటవర్గం జి. మనుప్రియ, ఐరేని రమేష్ గౌడ్, జి. సత్యనారాయణ, పరమేశ్వరచారి, మాడుగుల కృష్ణమోహన్, తదితరులు పాల్గొన్నారు.

నాటిక ప్రదర్శనలో ఓ సన్నివేశం

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

రోగులకు మందులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, డాక్టర్ అన్వేష్

చర్లపల్లి, మార్చి 20: ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్యులు కృషి చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ నాగర్జుననగర్ కాలనీలోని బుధవారం సన్‌షీడ్ వైద్యశాల ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపార దృక్పథంతో కాకుండా సామాజిక బాధ్యతగా భావించి వైద్య సేవలు అందించాలని, పేదల కోసం ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. ఈ సందర్భంగా వైద్యులు అన్వేష్, భానుచందర్, స్వాతి, పావనీలు సుమారు 300 మంది రోగులకు బీపీ, షుగర్, థైరాయిడ్, దంత, గైనకాలిజి, డెర్మటాలాజీ తదితర వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాప్రా లయన్స్ క్లబ్ ప్రతినిధులు హరీశ్‌రెడ్డి, సురేశ్ కుమార్, విజయ్‌కుమార్, శ్రీదేవి,సిబ్బంది పాల్గొన్నారు.

పంచకుల మాస్టర్స్ బ్యాడ్మింటన్ విజేత సీఎం.శశిధర్

విజేత సీఎం.శశిధర్‌కు బహుమతిని అందిస్తున్న హర్యానా బ్యాడ్మింటన్ అసోసియేషన్

నేరేడ్‌మెట్,మార్చి20: యోనెక్స్ సన్‌రైస్ 46వ ఇండియన్ మాస్టర్స్ నేషనల్ బ్యాడ్మింటన్ చాంపియన్స్ హర్యానా పంచకులలో ముగిసింది. ఈ టోర్నమెంట్ హర్యానా బ్యాడ్మింటన్ అసోసియేషన్ నిర్వహించింది. బుధవారం జరిగిన అండర్ 45 మెన్ సింగిల్స్ ఫైనల్స్‌లో మల్కాజిగిరి యాప్రాల్‌కు చెందిన సీఎం.శశిధర్, లక్విందర్ సింగ్ తలపడగా 21-14,21-11 స్కోర్‌తో నంబర్‌వన్ ర్యాంకర్ లక్విందర్ సింగ్ పై సీఎం.శశిధర్ విజయం సాధించాడు. విజయం సాధించిన సీఎం శశిధర్‌కు హర్యాణ బ్యాడ్మింటన్ అసోసియేషన్ బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా సీఎం. శశిధర్ విజయం సాధించడంతో పలువురు క్రీడా ప్రముఖులు అభినందనలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు.

డిఫెన్స్‌కాలనీ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడిగా రాజారావు

డిఫెన్స్‌కాలనీ హౌసింగ్ సొసైటీ నూతన సభ్యులు

నేరేడ్‌మెట్, మార్చి20:డిఫెన్స్‌కాలనీ హౌసింగ్ సొసైటీ సంక్షేమం, అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని నూతన ప్రెసిడెంట్ ఐఏ.రాజారావు అన్నారు. బుధవారం ఏకగ్రీవంగా పదవులు కేటాయిస్తూ ఉపాధ్యక్షునిగా ఎం. చంద్రశేఖర్‌రావు, సెక్రటరిగా దొమ్మేటి నాగేశ్వర్‌రావు, కోశాధికారిగా యార్లగడ్డ శుభకృష్ణరావు, మెంబర్లు డి. త్రిలోక్‌కుమార్, ఉషా అశోక్ కుమార్, నిర్మలా నిరంజన్‌లను ఎన్నుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న మంచినీటి సమస్య, డ్రైనేజీ, వీధి దీపాల, సీసీటీవీల సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎల్లవేళల అందరికి అందుబాటులో ఉంటూ కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామన్నారు. కాలనీవాసుల కోరిక మేరకు ఎలాంటి సమస్యలున్నా పరిష్కరిస్తామన్నారు.

శామీర్‌పేటలో డీఆర్‌డీవో పర్యటన



శామీర్‌పేట నర్సరీ నిర్వాహకురాలితో మాట్లాడుతున్న డీఆర్‌డీవో సాంబశివరావు

మేడ్చల్, మార్చి 20 : శామీర్‌పేటలో బుధవారం డీఆర్‌డీవో సాంబశివ రావు పర్యటించారు. శామీర్ పేట గ్రామ పంచాయతీని సందర్శించి, రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం నర్సరీని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన నర్సరీలో పెంచుతున్న మొక్కల సంఖ్య, రకాలు, తీసుకుంటున్న చర్యలు తదితర విషయాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. స్థానిక అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయనతో పాటు ఎంపీడీవో మమతా బాయి ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఇంజినీరింగ్ కన్సెల్టెంట్ సూర్య, టెక్నికల్ అసిస్టెంట్ ఖదీర్, డీఆర్‌డీఏ ఎఫ్ఏ గురువేశ్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసమే ప్రజాదర్బార్

కాప్రా: పరమేశ్వర్‌రెడ్డిని కలిసి సమస్యలపై పరిష్కరించాలని కోరుతున్న కార్పొరేటర్ స్వర్ణరాజు

ఉప్పల్, మార్చి 20: ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజాదర్బార్‌ను నిర్వహిస్తున్నామని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. ఉప్పల్‌లోని పరమేశ్వర్‌రెడ్డి నివాసంలో పలు కాలనీలకు చెందిన కాలనీవాసులు బుధవారం ఆయనను కలిశారు. ఈమేరకు సమస్యలు పరిష్కరించేవిధంగా చూడాలని కోరుతూ వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తనవంతు తోడ్పాటు అందిస్తామన్నారు. సమస్యలను గుర్తించి, వాటికి తగిన పరిష్కార చర్యలు చేపట్టడానికి నిధులు తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలు కాలనీలకు చెందిన కాలనీవాసులు, నేతలు పాల్గొన్నారు.

డివిజన్‌లో సమస్యలు పరిష్కరించండి

కాప్రా: కాప్రాడివిజన్‌లో ప్రధాన సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక దృష్టి సారించాలని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి మందుముల్ల పరమేశ్వర్‌రెడ్డిని డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజు కోరారు. బుధవారం ఉప్పల్‌లో పరమేశ్వరెడ్డిని ఆయన నివాసంలో కాప్రాడివిజన్ కాంగ్రెస్ నాయకులతో కలిసి కాప్రాడివిజన్‌లో నెలకొన్న సమస్యలపై చర్చించారు. నీటి సరఫరా, రోడ్ల అభివృద్ధి, డ్రైనేజీ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక నిధులు కేటాయించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి చొరవ వల్ల ఉప్పల్‌లో అన్ని డివిజన్ల అభివృద్ధికి రూ.12 కోట్ల నిధులు ఇప్పటికే తీసుకొచ్చానని,ఇంకా అవసరమైతే మరిన్ని నిధులు మంజూరు చేయించుకొని ఉప్పల్ సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకుంటానన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

తాయప్ప(ఫైల్)

వృద్ధుడు అదృశ్యం

జవహర్‌నగర్, మార్చి 20: వృద్ధుడు అదృశ్యమయ్యాడు. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగరాజ్ కథనం ప్రకారం... జవహర్‌నగర్ కార్పొరేషన్ పరిధి కేసీఆర్‌నగర్‌కాలనీలో బండ తాయప్ప, భార్య తాయమ్మతో కలిసి నివాసముంటున్నాడు. ఈనెల 19న ఇంటి బయటకు వెళ్లి ఇంత వరకు తిరిగి రాలేదు. దీంతో తాయప్ప(65) ఆచూకీ కోసం వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు కుటుంబసభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

24న ఉచిత దంత వైద్య శిబిరం

సిటీబ్యూరో, మార్చి 20 (నమస్తే తెలంగాణ): సెస్పోన్డైన్ ఆధ్వర్యంలో ఈనెల 24న ఏఎస్‌రావు నగర్‌లోని ఆర్యన్ మల్టీస్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్, చింతల్‌లోని చింతల్ డెంటల్ ఇంప్లాంట్ హాస్పిటల్‌లో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం వరకు ఉచిత దంత పరీక్షలు, నోటి పరీక్ష, సెన్సిటివిటీ, చిగుళ్ల ఆరోగ్య తదితర సమస్యలకు సంబంధించి ఉచితంగా చికిత్స అందించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

'నల్లనర్సింహారెడ్డి'లో నేడు టెక్ ఫార్మా సంపతి

ఘట్‌కేసర్,మార్చి20: చౌదరిగూడ పంచాయతీ పరిధిలోని నల్ల నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఈనెల 21 గురువారం టెక్ ఫార్మా సంపతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కళాశాల డైరెక్టర్ సీవీకృష్ణారెడ్డి బుధవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్టీసీ ఎండీ సజ్జనార్ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి గెస్ట్‌ఆఫ్ ఆనర్‌గా కేయూ డైరెక్టర్ రఘు రాంరావు అక్కినపల్లి హాజరవుతారు.

24న జనరల్‌బాడీ సమావేశం

నేరేడ్‌మెట్, మార్చి 20: నేరేడ్‌మెట్ డివిజన్‌లోని ముత్యాలరావు కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ ఈనెల 24వ తేది ఆదివారం ఉదయం 10:30 నిమిషాలకు మహాబోది ఫంక్షన్‌హాల్లో జనరల్‌బాడీ సమావేశం నిర్వహిస్తున్నట్లు అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మీనారాయణ రెడ్డి, ఉమేశ్ తెలిపారు. ఈ మేరకు సొసైటీలోని ప్రతి ఒక్క మెంబర్‌తప్పకుండా హాజరవ్వాలని ఎలాంటి సమస్యలున్నా మా దృష్టికి తీసుకురావాలని కోరారు. వెంటనే పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సొసైటీ సభ్యులందరు మల్కాజిగిరి సబ్ రిజిస్ట్రార్ అరవింద్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకేనుఅందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొండల్‌రావు, వేలు, సుబ్బరాయుడు, బీపీ రాం, వెంకటేశ్‌యాదవ్ తదితరులు కలిసినవారిలో ఉన్నారు.

ఆర్థిక సాయం

కీసర, మార్చి 20: కీసరలో మృతిచెందిన బాధిత కుటుంబాలకు అండగా ఉండి ఆర్థిక సాయం చేయడం జరుగుతుందని మాజీ ఎంపీటీసీ బెలిదే రమేశ్‌గుప్త తెలిపారు. కీసర మండల కేంద్రంలో చిలుక గట్టయ్య మృతిచెందాడు. బుధవారం ఆయన ఆ కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయం చేశారు.

IN THE COURT OF HON'BLE PRINCIPAL DISTRICT SESSIONS JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT :: MALKAJGIRI
C.M.A. NO. 1 OF 2024

Between:-
1) **Lakampally Santosh Kumar,** S/o. Late L.Balkrishan Sayanna @ Balakishan Aged about 43 Years, Occ; Pvt Employee,
2) **Lakampally Lava Kumar,** S/o. Late L.Balkrishan Sayanna @ Balakishan Aged about 41 Years, Occ; Business,
3) **Lakampally Pradeep Kumar,** S/o. Late L.Balkrishan Sayanna @ Balakishan Aged about 39 Years, Occ; Bsiness (All are R/o. H.No.14-169/1 Raja Srinivas Nagar Colony Opp Andhra Bank New Mirjalguda, Malkajgiri, Medchal-Malkajgiri Dist 47).
...Appellants/ Petitioners

And
1) **H.S.B.C. BANK**
Represented by its ManagerSomajiguda Branch,Somajiguda, Hyderabad-500082
2) **ANDHRA BANK Now Called As UNION BANK**
Represented by its Manager, Metpally Branch, Jagital, Karim Nagar, District - 505325
3) **TATA MUTUAL FUND**
Represented by its Manager Nerella House, 1st Floor, Nagarjuna Hills, Panjagutta, Hyderabad-500082
4) **ALL CONCERN**
...Respondents/Respondents

NOTICE

Please take notice that the Appellants herein has filed the above appeal to declare the appellants are legal successors /legal heirs of Late L.Balkrishan Sayanna @ Balakishan is the father of the appellants No. 1,2 & 3. The above appeal is posted to **01.4.2024**. Any person/persons having any objection or claim in respect of declaration of the appellants are legal successors /legal heirs of Late L.Balkrishan Sayanna @ Balakishan, may approach the Hon'ble Court in person or through Advocate, on the said date at **10.30 AM,** failing which the appeal will be decided treating as no objection by any person/persons.

// BY ORDER OF THE COURT //
T SHAM KUMAR
Advocate
H No 10-235 Vasantha Puri Colony, Malkajgiri, Medchal-Malkajgiri -District-500047. Ph: **9441000006**

రథోత్సవంలో పాల్గొన్న భక్తజనం

దాక్షాయణి సమేత రామలింగేశ్వర స్వామి ఉత్సవాలు ముగింపు

మేడ్చల్, మార్చి 20: మేడ్చల్ పట్టణంలోని శ్రీ దాక్షాయణి సమేత రామలింగేశ్వర స్వామి ఉత్సవాలు ముగిశాయి. ఈ నెల 14వ తేదీన ప్రారంభమైన ఉత్సవాలు బుధవారం ఉదయం జరిగిన లంకా దహనం, రథోత్సవంతో ముగిశాయి. రథోత్సవం బుధవారం 4.30 గంటల ప్రాంతంలో జరుగగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రథం లాగడానికి పోటీ పడ్డారు. ఈ సందర్భంగా భగవన్నామ స్మరణ, భక్తి పాటలు హోరెత్తాయి. అనంతరం దోపు సేవ నిర్వహించారు. కాగా పలువురు నేతలు, ప్రజా ప్రతినిధులు, భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకొని, స్వామి వారిని దర్శించుకున్నారు.

స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు, నాయకులు